చుడీదార్, ముసుగులు ధరించి చోరీ

● తాళాలు పగులగొట్టి బంగారం, నగదు అపహరణ

అమీర్‌పేట, మే 19 (ఆంధ్రజ్యోతి): చుడీదార్, ముసుగులతో మహిళల వేషధారణలో అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించిన దొంగలు ఫ్లాట్ తాళం పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జెక్‌కాలనీలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జెక్‌కాలనీ ఆకృతి ఆర్కేడ్‌లో ప్రైవేట్ ఉద్యోగి వేంకటేశ్వర్‌రావు ఉంటున్నారు. అదే అపార్ట్‌మెంట్‌లోని మరో ఫ్లాట్‌లో ఆయన కుమార్తె, అల్లుడు ఉంటున్నారు. ఈనెల 16న రాత్రి వేంకటేశ్వర్‌రావు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఒంగోలు వెళ్లారు. 18వ తేదీన పనిమనిషి వేంకటేశ్వర్‌రావు కుమార్తె ఇంటికి వెళ్లి తాళపుచెవి తీసుకుని ఆయన ఇంటిని శుభ్రం చేసేందుకు వెళ్లింది. అప్పటికే ఇంటి తాళం పగులగొట్టి ఉండడం, ఇంట్లోని సామగ్రి చిందర వందరంగా కనిపించడంతో వేంకటేశ్వర్‌రావు కుమార్తెకు విషయం చెప్పింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అల్మారాలో దాచిన 4 తులాల బంగారు ఆభరణాలు, రూ.లక్ష నగదు, ఓ ల్యాప్‌టాప్ చోరీకి గురైనట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న ఎస్ఆర్‌నగర్ పోలీసులు అపార్ట్‌మెంట్‌లోని సీసీ ఫుటేజీలను పరిశీలించగా 18న తెల్లవారు జామున చుడీదార్, ముసుగులు ధరించి మహిళల వేషధారణలో ఇద్దరు ఆగంతుకులు ప్రవేశించి, ఇంటి తాళం పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు కనిపించింది. కేసు దర్యాప్తులో ఉంది.

బస్సు దిగుతుండగా బంగారు గొలుసు స్నాచింగ్

బంజారాహిల్స్, మే 19(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు దిగుతుండగా మద్యం మత్తులో నలుగురు చుట్టుముట్టి బంగారు గొలుసును స్నాచింగ్ చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్-11లో నివసించే యష్‌దాస్ ఈ నెల 17న పని నిమిత్తం మెహిదీపట్నం వెళ్లి తిరిగి ఆర్టీసీ బస్సులో బంజారాహిల్స్ రోడ్డు నంబర్- 1కి చేరుకున్నాడు. బస్టాప్‌లో బస్సు దిగుతుండగా మద్యం మత్తులో నలుగురు ముట్టడించారు. అతడిని దృష్టిమళ్లించే ప్రయత్నం చేశారు. వారి నుంచి తప్పించుకున్న యష్‌దాస్ మరుసటి రోజు తన మెడలో ఉన్న బంగారు లాకెట్‌తో కూడిన గొలుసు కనిపించలేదు. ఇంట్లో వెతికినా ఫలితం లేదు. బస్సులో ముట్టడించిన వారిపై అనుమానం వ్యక్తం చేస్తూ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు మహిళలు అదృశ్యం

యూసుఫ్‌గూడ, మే 19(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళ అదృశ్యమైంది. మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు... రెహ్మత్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఖైరసాబేగం ఈ నెల 18వ తేదీ ఇంటి నుంచి బయటకు వెళ్లింది. అర్ధరాత్రి వరకు తిరిగి రాకపోవడంతో ఆమె మేనమామ, కుటుంబసభ్యులు తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పుట్టింటికి వెళ్తున్నానని..

యూసుఫ్‌గూడ: పుట్టింటికి వెళ్తున్నానని వెళ్లిన మతిస్థిమితం లేని మహిళ అదృశ్యమైంది. మధురానగర్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఎల్లారెడ్డిగూడలో నివాసముండే పి.రాజు సేల్స్‌మన్. ఇతడికి 18ఏళ్ల క్రితం లావణ్యతో వివాహమైంది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. ఈనెల 18వతేదీ రాజు తన ఇద్దరు పిల్లలను కూకట్‌పల్లిలోని తన తల్లిదండ్రుల వద్ద వదిలి పెట్టాడు. అదేరోజు లావణ్య కూడా తన పుట్టింటికి వెళ్లొస్తానని చెప్పి పోయింది. సాయంత్రం రాజు ఫోన్ చేయగా లావణ్య రాలేదని ఆమె అక్క చెప్పింది. గతంలో బాలానగర్‌లో ఉన్నప్పుడు కూడా ఇలానే వెళ్లిందని, తన భార్యకు మతి స్థిమితం లేదని, వైద్యం కూడా చేయిస్తున్నానని మధురానర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గూడ్స్ కారియర్ వాహనం ఢీకొని అనస్థీషియా టెక్నీషియన్ మృతి



అజయ్(ఫైల్)

కవాడిగూడ, మే 19(ఆంధ్రజ్యోతి): వేగంగా వచ్చిన గూడ్స్ కారియర్ వాహనం ఢీకొని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనస్థీషియా టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన దోమలగూడ పోలీసుస్టేషన్ పరిధిలోని ట్యాంక్‌బండ్‌పై బ్రహ్మానాయుడు విగ్రహం వద్ద ఆదివారం తెల్లవారుజామున 3.10గంటలకు జరిగింది, సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా బెజ్జెంకి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన కొన్నె శ్రీనివాస్‌కు మారుడు కొన్నె అజయ్(26) అంజయ్యనగర్‌లోని శ్రీకార్ ఆస్పత్రిలో అనస్థీషియా టెక్నీషియన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున ద్విచక్ర వాహనంపై సికింద్రాబాద్ రాణిగంజ్ నుంచి ట్యాంక్‌బండ్ మీదుగా వెళ్తుండగా ఎదురుగా వేగంగా వస్తున్న గూడ్స్ కారియర్ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అజయ్ కిందపడిపోవడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అజయ్ మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. గూడ్స్ కారియర్ వాహనానిన స్వాధీనం చేసుకోవడంతో పాటు డ్రైవర్ పొన్నకుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్టు సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

భార్య నుంచి రక్షణ కల్పించాలి

● పోలీసులను కోరిన బాధితుడు



మాట్లాడుతున్న బాధితుడు టిమూజియన్

బర్కత్‌పుర. మే 19(ఆంధ్ర జ్యోతి): భార్య నుంచి తనకు, తల్లిదండ్రులకు ప్రాణహాని ఉందని, పోలీసులు రక్షణ కల్పించాలని బాధితుడు టిమూజియన్ కోరాడు. ఆదివారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తన శరీరంపై భార్య చేసిన గాయాలను చూపించాడు. ఏపీలోని అమలాపురానికి చెందిన తనకు రాజోలుకు చెందిన లక్ష్మీగౌతమితో ఏడేళ్ల క్రితం వివాహం జరిగిందని, తమకు ఐదేళ్ల కుమారుడు ఉన్నాడని ఆయన చెప్పారు. పెళ్లయిన నాటినుంచి భార్య తనను అకారణంగా హింసిస్తుందని, పలుమార్లు పెద్దల సమక్షంలో మాట్లాడినా ఆమె తీరు మార్చుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటీవల తనను చంపేందుకు కత్తితో దాడిచేసిందని, అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు తన భార్యపై కేసు నమోదు చేసి రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

ఆ విద్యార్థులను పట్టించుకోరా..?



● పదో తరగతిలో మూడు జిల్లాల్లో 19,114 మంది ఫెయిల్
● ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తల్లిదండ్రుల వినతి
● పట్టించుకోని విద్యాశాఖ ● జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ

హైదరాబాద్ సిటీ, మే 19(ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో పదో తరగతిలో ఫెయిలైన విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారికి మనోధైర్యం కల్పించి సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయించాల్సిన విద్యాశాఖాధికారులు తమకేంపట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. మరో రెండు వారాల్లో సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఫెయిలైన విద్యార్థుల్లో మనోధైర్యం కల్పించి.. వారు పాస్ అయ్యేలా ఎటువంటి చర్యలు లేవు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నా పట్టించుకోవడం లేదు. దీంతో సప్లిమెంటరీలో కూడా ఉత్తీర్ణత సాధించే పరిస్థితి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హైదరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల నుంచి 73,202 మంది విద్యార్థులు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లాలో 50,811 మంది, మేడ్చల్ జిల్లాలో 46,736 మంది పరీక్ష రాశారు. హైదరాబాద్‌లో బాలురు 83.41 శాతం పాస్ కాగా.. అమ్మాయిలు 89.90 శాతం ఉత్తీర్ణత సాధించారు. రంగారెడ్డిలో బాలురు 88.89 శాతం, బాలికలు 93.32 శాతం మంది పాసయ్యారు. మేడ్చల్‌లో 87.35 శాతం బాలురు పాస్ కాగా.. బాలికలు 92.03 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

గ్రేటర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు

జిల్లా	పరీక్షకు హాజరు	ఉత్తీర్ణత	ఫెయిలైన విద్యార్థులు
హైదరాబాద్	7,445	5,873	1,572
రంగారెడ్డి	17,222	14,241	2,981
మేడ్చల్	7,500	6,900	600

గణితం, సైన్స్‌లోనే ఎక్కువగా ఫెయిల్

హైదరాబాద్ జిల్లాలో మొత్తం 73,202 మంది పరీక్ష రాస్తే.. 63,511 మంది పాస్ కాగా, 9,691 మంది ఫెయిలయ్యారు. రంగారెడ్డి జిల్లాలో 50,811 మంది పరీక్ష రాస్తే.. 46,245మంది పాస్ కాగా, 4,566 మంది ఫెయిలయ్యారు. మేడ్చల్ జిల్లాలో 46,736 మంది పరీక్షకు హాజరుకాగా, 41,879 మంది పాసయ్యారు. 4,857 మంది ఫెయిలయ్యారు. మూడు జిల్లాల్లో ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల్లో కలిపి 19,114 మంది ఫెయిలయ్యారు. ఆయా జిల్లాల్లో ఉత్తీర్ణత పొందిన వారిలో ఎక్కువగా ప్రైవేట్, గురుకుల పాఠశాలల విద్యార్థులుండడం గమనార్హం. ప్రైవేట్ విద్యార్థులను మినహాయిస్తే హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో 5,153 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఫెయిలైనట్లు విద్యాశాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో చాలామంది గణితం, సైన్స్, ఆంగ్లం, తెలుగు, హిందీలో ఫెయిలయ్యారు. ఉపాధ్యాయుల బోధన తీరును పర్యవేక్షించే వారు లేకపోవడంతో మొక్కుబడిగా పాఠాలు చెబుతున్నారని విద్యావేత్తలు ఆరోపిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం సిలబస్‌ను పూర్తి చేయకపోవడం, పరీక్షల సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహించడంలో కొంతమంది టీచర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సర్కారు పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తగ్గిందని వారు వాపోతున్నారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో పోల్చితే హైదరాబాద్ జిల్లాలో ఏటా ఇదే పరిస్థితి కొనసాగుతుండడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక చొరవ కరువు

విద్యార్థి జీవితానికి పదో తరగతి తొలిమెట్టు. వారి విషయంలో తల్లిదండ్రుల కంటే విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపించాలి. వారిని మళ్లీ పరీక్షలకు సిద్ధం చేయించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులను పాఠశాలలకు రప్పించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే ఎర్నింగ్ లీవ్స్ (ఈఎల్) ఇవ్వాల్సి వస్తోందనే భావనతో పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు చెబుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫెయిలైన వారికి ప్రత్యేక తరగతులు ప్రారంభించినా సర్కారు బడుల్లో ఇంకా మొదలుకాలేదు. జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఎస్ఎస్‌సీ బోర్డు ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేయడం గమనార్హం.

సాయిరాం ఫైనాన్స్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి

● ఆర్.కృష్ణయ్య డిమాండ్



బాధితులతో కలిసి మాట్లాడుతున్న ఎంపీ ఆర్ కృష్ణయ్య

బర్కత్‌పుర, మే 19(ఆంధ్రజ్యోతి): అధిక వడ్డీ ఆశచూపి డబ్బులు డిపాజిట్ చేయించుకొని ప్రజలను మోసం చేసిన శ్రీ సాయిరాం ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతల అండదండలతో ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ బాధితులను బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బాధితులతో కలిసి మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని యాభై గ్రామాలకు చెందిన 2500మంది ప్రజలు పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు, ఇళ్లు కోల్పోయారని, వారికి అప్పటి ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారాన్ని శ్రీ సాయిరాం ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యం అధిక వడ్డీ ఆశ చూపి 150 కోట్లు డిపాజిట్లు చేయించుకుందని ఆరోపించారు. మూడేళ్లు గడుస్తున్నా డబ్బులు ఇవ్వకుండా బాధితులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకొని బాధితులను ఆదుకోవాలని కోరారు. సమావేశంలో బాధితులతో పాటు బీసీ సంఘాల నాయకులు సి.రాజేందర్ ముదిరాజ్, జి.అనంతయ్య, పోల్కం శ్రీనివాస్, జ్యోతి, భాగ్యలక్ష్మి, బలరాం పాల్గొన్నారు.

స్టార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం



ఉచిత ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న స్టార్ ఆస్పత్రుల సీఓఓ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, వైద్యులు

హైదరాబాద్ సిటీ, మే 19 (ఆంధ్రజ్యోతి): అమీర్‌పేటలో ఆదివారం స్టార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో కమ్మ సామాజిక సంఘం సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో కార్డియాలజీ, ఈఎన్‌టీ, గ్యాస్ట్రో లివర్ జనరల్ మెడిసిన్, న్యూరోసైన్సెస్, నెఫ్రాలజీ, అంకాలజీ, ఆర్థోపెడిక్స్ పల్మోనాలజీ సూపర్ స్పెషలిస్ట్‌లతో ఉచిత కన్సల్టేషన్ సేవలు అందించారు. బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ), రాండమ్ బ్లడ్ షుగర్ (ఆర్‌బీఎస్), బ్లడ్ ప్రెజర్ (బీపీ) తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసీజీ, 2డీ ఈకో (కార్డియాలజిస్టుల సలహా ప్రకారం), ఆడియోమెట్రీ, ఫైబ్రో స్కాన్, బోన్ మినరల్ డెన్సిటీ (బీఎండీ) పరీక్షలతో పాటు, రొమ్ము, గర్భాశయ కేన్సర్ (40 ఏళ్లు మించిన మహిళలకి), ఓరల్ కేన్సర్ కోసం స్క్రీనింగ్‌లు (పురుషులు, మహిళలు, ధూమపానం చేసే వారికి) చేశారు. శ్వాసకోశ ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి పల్మోనాలజిస్టుల సిఫార్సుల ఆధారంగా స్పిరోమెట్రీ పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న దాదాపు 1200 మందికి పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో స్టార్ ఆస్పత్రుల సీఓఓ భాస్కర్‌రెడ్డి, వైద్యులు అనూష, జ్యోత్స్న, రామంజనేయులు, నిహారిక, కిషోర్, అనురాధ వైద్య సేవలు అందించారు.

హనుమాన్ ఆలయంలో ద్విశతి మహోత్సవాలు



అమీర్‌పేట, మే 19(ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట హనుమాన్ ఆలయంలో శ్రీసాయిబాబా ద్విశతి 20వ వార్షిక మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈనెల 18న ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఈ నెల 21 మంగళవారం వరకు కొనసాగుతాయని ఆలయ ఈఓ విఠలయ్య తెలిపారు. స్వస్తిశ్రీ చాంద్రమాన వైశాఖ శుద్ధ దశమితో మొదలైన ఈ ఉత్సవాలను త్రైహ్నిక దీక్షతో నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం 5:30 గంటలకు కాకడ హారతి, 6:30కు సహస్ర కలశాభిషేకం, సంస్థాన హారతి 8:30కు మండపదేవతా పూజలు, హోమాలు, 10:30 గంటలకు అన్నాభిషేకం, హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ, సాయంత్రం 5 గంటలకు రుద్ర హోమం, సుదర్శన హోమం, తీర్థప్రసాద వితరణ, రాత్రి 8 గంటలకు తేజ్ హారతితో రెండో రోజు పూజలు ముగించారు. సాయిబాబాను దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్టు ఈఓ తెలిపారు. కార్యక్రమంలో సుపరింటెండెంట్ సతీష్ కుమార్, లక్ష్మిమణి, వెంకట్రావ్, అర్చకులు పాల్గొన్నారు.

ఆదర్శ ప్రజా నేత పుచ్చలపల్లి సుందరయ్య



సుందరయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న వివేక్, స్కైలాబ్, వెంకటస్వామి

రాంనగర్, మే 19 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల ఫైళ్లను తన సైకిల్‌స్టాండ్‌కు కట్టుకొని, సైకిల్‌పై పార్లమెంటుకు వెళ్లిన ఆదర్శ ప్రజా నేత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు రూపుల వివేక్ అన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్థంతి సందర్భంగా బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కులోని ఆయన విగ్రహానికి వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడు తూ.. విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య పోరాటంలో పుచ్చలపల్లి పాల్గొన్నారని తెలిపారు. నిజాం అరాచక పాలనకు వ్యతిరేకంగా, భూస్వాముల దాష్టికాలకు వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. తన తుదిశ్వాస వరకు ఆయన ప్రజా సంక్షే మం కోసం పాటుపడ్డారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వాకర్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, విశ్రాంత అధ్యక్షుడు వి.నాగభూషణం, ఎస్.రమేష్‌రెడ్డి, నాయకులు స్కైలాబ్‌బాబు, కిషన్‌రావు, రవికుమార్, సాగర్‌రెడ్డి, రాఘవరెడ్డి, మనోహర్‌రెడ్డి, కె.నర్సింహ, రాజశేఖర్‌రెడ్డి, నారాయణగౌడ్, అంజయ్య, సాగర్, కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నృత్య రూపకంలో కళాకారులు

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన

మాదాపూర్, మే 19(ఆంధ్రజ్యోతి): మాదాపూర్ శిల్పారామంలో ఆదివారం చెన్నై నుంచి వచ్చిన భరతనాట్య కళాకారులు విశ్వ శిఖర నాట్యాలయ కుమారి మీనా, కృష్ణప్రియ శిష్య బృందం ప్రదర్శించిన భరతనాట్యం అలరించింది. పుష్పాంజలి, గణేశా కీర్తనం, చంద్రచూడ, దేవి కౌత్వం, మాడు మొకుమ్ కన్నా, పరమపురుషుడా, కళింగ నర్తన తిల్లాన, అదిగో అల్లదిగో, బ్రహ్మామొక్కటే, శివ తాండవం, విష్ణు కౌత్వం, దశావతారం, కృష్ణ మల్లారి, స్వాగతం కృష్ణ, శ్రీనివాస కళ్యాణం మొదలైన అంశాలను శ్రీనిధి, సుప్రజ, ధృతి, వర్ష, దేశిక శ్రీ, రిషిక, నిరుపమా, ఐశ్వర్య, లోగిత, హారిణిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

హరిప్రసాద్ మృతి పార్టీకి తీరనిలోటు



హరి ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులర్పించి తలసాని శ్రీనివాస్ యాదవ్

అమీర్‌పేట, మే 19(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు హరి ప్రసాద్ మృతి చెందడం పార్టీకి తీరని లోటని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం వివేకానంద కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన సంతాప సభకు హాజరైన ఆయన హరి ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషకుమారి, పార్టీ నేతలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, మే 19(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ బానోతు చరణ్ సింగ్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు 11 కేవీ పాటిగడ్డ క్వార్టర్స్ ఫీడర్ పరిధిలో, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు 11కేవీ పైగా ప్యాలెస్ ఫీడర్ పరిధిలో, మధ్యాహ్నం 2 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 11 కేవీ షాపర్స్ స్టాప్ ఫీడర్ పరిధిలో, సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కేవీ సీఎం క్యాంప్ కార్యాలయం ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలో...

బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు 11 కేవీ కేన్సర్ ఆస్పత్రి, స్టడీ సర్కిల్ ఫీడర్ల పరిధిలో, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11 కేవీ జహీరానగర్, అమృత ఫీడర్ల పరిధిలో, మధ్యాహ్నం 2 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 11కేవీ బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 10,నాందారి టెంట్ హౌస్ ఫీడర్ల పరిధిలో, సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 11 కేవీ బంజారాహిల్స్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

మూడు నెలల పాటు ఉచిత వైద్య సేవలు

హైదరాబాద్ సిటీ, మే 19(ఆంధ్రజ్యోతి): అమీర్‌పేట డెంటల్ ఆస్పత్రి 23వ వార్షికోత్సవ సందర్భంగా తమ వద్ద చికిత్స పొందిన రోగులు, వారి బంధువులకు మూడు నెలల పాటు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్టు ఆస్పత్రి అధినేత డాక్టర్ సుధీర్ చౌదరి తెలిపారు. ప్రతి రోజూ 20 మంది రోగులకు అన్ని చికిత్సలకు కన్సల్టేషన్ ఉచితంగా అందిస్తామని, అవసరమైన సేవలపై 30శాతం రాయితీ కల్పిస్తామని చెప్పారు. రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఐటీ ఉద్యోగిపై దాడి..

● ఆరుగురి అరెస్ట్

వనస్థలిపురం, మే 19(ఆంధ్రజ్యోతి): డేటింగ్ యాప్‌లో పరిచయమైన వ్యక్తిని కలిసేందుకు వెళ్లిన ఐటీ ఉద్యోగిపై దాడి చేసి, చైన్ లాక్కున్న సంఘటనలో ఆరుగురు నిందితులను వనస్థలిపురం పోలీసులు అరెస్ట్ చేశారు. మరొకరు పరారీలో ఉన్నారు. సూర్యాపేటకు చెందిన పి.శోభన్‌బాబు ఐటీ ఉద్యోగి. ఇతడికి గ్రిండర్ గే డేటింగ్ యాప్‌లో ఇంజాపూర్‌కు చెందిన రమావత్ కిరణ్‌కుమార్ పరిచయమయ్యాడు. కిరణ్‌కుమార్, శోభన్ ఇద్దరూ కలిసి గుర్రంగూడ అటవీ ప్రాంతానికి వెళ్లారు. అక్కడకు కిరణ్ కుమార్ తన స్నేహితులు పత్లావత్ రమేష్, వనస్థలిపురానికి చెందిన నల్లగంటి పవన్, కొర్రా బాలు, కుక్కల నాగరాజు, రమావత్ రోహిత్, నేనావత్ మాకట్‌లాల్‌లను పిలిచాడు. వీరందరూ కలిసి శోభన్‌పై దాడిచేసి అతడి నుంచి రెండు తులాల బంగారు గొలుసును లాక్కున్నారు. బాధితుడు శోభన్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న వనస్థలిపురం పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి, బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నారు.

అత్యాధునిక వసతులతో ఫ్లాట్స్ అంటూ మోసం

● బిల్డర్‌పై బాధితుల ఆరోపణ



సమావేశంలో మాట్లాడుతున్న బాధితులు

పంజాగుట్ట, మే 19(ఆంధ్రజ్యోతి): అత్యాధునిక వసతులతో ఫ్లాట్స్ నిర్మిస్తున్నామంటే పైసా పైసా కూడబెట్టి కొనుగోలు చేశాం. ఇంట్లోకి వెళ్లి చూసేసరికి వేరేలా ఉందని, బిల్డర్ తమను మోసం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మియాపూర్‌లోని టుగెదర్మెంట్స్ ఫ్లాట్ యజమానులు, అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. మియాపూర్ గ్రామంలో టి.హరినాథ్ రావు అనే బిల్డర్, స్థల యజమానులతో ఒప్పందం చేసుకుని సుమారు 7,500 చదరపు గజాల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ ప్లస్ 14 అంతస్థులతో హైరైజ్ అపార్ట్‌మెంట్ నిర్మించాడని తెలిపారు. 150 ఫ్లాట్స్ నిర్మించగా పైసా పైసా కూడబెట్టి కొనుగోలు చేశామని బాధితులు తెలిపారు. అపార్ట్‌మెంట్ చుట్టూ గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేస్తామని చెప్పాడని, వాహనాల పార్కింగ్, ఫైర్ సేఫ్టీ, తదితర విషయాల్లో బిల్డర్ నిబంధనలు ఉల్లంఘించాడని వారు ఆరోపించారు. తాము నిలదీస్తే నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేపట్టానని చెప్పడని అన్నారు. తనిఖీ అనంతరం వివిధ విభాగాల నుంచి పొందిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు చూపించాడని చెప్పారు. తమకు చేసిన మోసంపై ప్రశ్నిస్తే గుండాలతో బెదిరించాడని, మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదు చేసినా పోలీసులు పటించుకోలేదని బాధితులు వాపోయారు. తమకు తెలియకుండా ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థకు అన్ డివైడెడ్ షేర్ ఆఫ్ ల్యాండ్ తాకట్టు పెట్టి 60 కోట్ల రూపాయల రుణం తీసుకున్నాడని తెలిపారు. అపార్ట్‌మెంట్లో ఉండే కామన్ ప్రాంతాలకు విద్యుత్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారని, పూర్తి రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ అని చెప్పి, రెండు షాప్స్ వేశారని, అందులో ఒకదానిని విక్రయించాడని బాధితులు తెలిపారు. డెవలపర్‌గా ఆయనకు డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ ప్రకారం వచ్చిన వాటా పైనే హక్కు, అధికారం ఉంటాయని అన్నారు. స్థల యజమానులతో తమకు ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. తమకు రక్షణ కల్పించాలని బాధితులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, కార్యదర్శి రాజా, యజమానులు జీవీ రాంబాబు, ఎం.స్వాతి, ప్రియా, డాక్టర్ ప్రభావతి, నితిన్, ప్రసాద్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తం

నిబంధనల ప్రకారమే అన్ని ప్రభుత్వ సంస్థల నుంచి అనుమతులు తీసుకుని 14 అంతస్థుల హైరైజ్ అపార్ట్‌మెంట్ నిర్మించాను. వారు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. అన్ని ప్రభుత్వ విభాగాలు తనిఖీ చేసిన తరువాతనే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇచ్చాయి. చెప్పిన వసతులన్నీ కల్పించాం. సోలార్ విద్యుత్ సెట్ ఏర్పాటు చేశాను. రెండు కారు పార్కింగులు ఇచ్చాం. బెంగళూరులో నిర్మించే ప్రాజెక్టు కోసం అక్కడి స్థలంపై ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో రుణం తీసుకున్నాం. తన వద్ద సంబంధిత అన్ని పత్రాలు ఉన్నాయి. ఎవరైనా ఎప్పుడైనా వచ్చి చూసుకోవచ్చు.

\- బిల్డర్ హరినాథ్ రావు

ప్రభుత్వాస్పత్రుల్లో పిల్లల వైద్యుల కొరత

హైదరాబాద్ సిటీ, మే 19(ఆంధ్రజ్యోతి): నగరంలో నాలుగు పెద్ద ప్రసూతి ఆస్పత్రులు, అయిదు ఏరియా మెటర్నిటీ ఆస్పత్రులు, మరో ఆరు ప్రాంతీయ ఆస్పత్రులు ఉన్నాయి. వీటిలో రెండు పెద్ద ఆస్పత్రులు (గాంధీ, నిలోఫర్) మినహా ఇతర ఆస్పత్రుల్లో పిల్లల వైద్యులు లేరు. ముఖ్యంగా ప్రసూతి ఆస్పత్రుల్లో తప్పనిసరిగా పిల్లల వైద్యులను నియమించాలి. పుట్టిన బిడ్డకు వెంటనే చికిత్సలు అందించాల్సి ఉన్నా పిల్లల వైద్యుడు అందుబాటులో లేకపోవడం వల్ల మరో ఆస్పత్రికి పరుగులు తీయాల్సి వస్తోంది.

పరీక్షలు చేయాలి

ప్రసూతి ఆస్పత్రిలో అప్పుడే పుట్టిన శిశువులకు పిల్లల వైద్యుడు తప్పనిసరిగా పరీక్షలు చేయాలి. ఏవైనా లోపాలు ఉన్నాయా.. అనారోగ్య సమస్యలు ఉన్నాయా అని పరిశీలించాలి. అంతేకాకుండా పిల్లలకు జబ్బు చేస్తే వెంటనే చికిత్సలు అందించాలి. కాన్పీప్రసూతి ఆస్పత్రిలో శిశువులకు వైద్యం చేసేందుకు పిల్లల వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. పిల్లలకు అత్యవసర వైద్యం కావాలంటే నిలోఫర్,గాంధీ ఆస్పత్రులకు ఉరుకులు, పరుగుల మీద తరలించాల్సి వస్తోంది.

24గంటలు అందుబాటులో ఉండని డాక్టర్లు

రోజుకు 30నుంచి 40 వరకు ప్రసవాలు జరిగే ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రుల్లో 24గంటల పాటు అందుబాటులో పిల్లల వైద్యులు ఉండడం లేదు. అవసరమైతే అత్యవసర చికిత్సలు అందించడానికి ఒక పిల్లల విభాగం కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో అస్వస్థతతో ఉన్న శిశువులను పుట్టిన వెంటనే తల్లి ఒడికి కూడా చేర్చకుండా మరో ఆస్పత్రికి తరలించాల్సి వస్తోంది. నగరంలోని ప్రసవం చేసే రెండు పెద్దాస్పత్రుల్లో కూడా ఈ పరిస్థితి ఉంది. ఇక్కడ 24 గంటల పాటు వైద్యం అందించే వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. ఉదయం వచ్చి మధ్యాహ్నం వెళ్లిపోతుండడంతో పిల్లలను మరోచోటకు తరలించాల్సి వస్తోంది.

ప్రాథమిక ప్రసూతి ఆస్పత్రిలోనూ అంతే..

నగరంలో లాలాపేట, పానీపుర, శ్రీరాంనగర్, జంగమ్మెట్, అంబర్‌పేటల్లోని ప్రసూతి ఆస్పత్రుల్లో కూడా ఇదేతీరు ఉంది. ఇక్కడ రోజుకు 30 నుంచి 50 వరకు ప్రసవాలు జరగుతాయి. ఇక మలక్‌పేట, కింగ్‌కోఠి, గోల్కొండ, శాలిబండ, బార్కస్, నాంపల్లిలోని ఏరియా ఆస్పత్రుల్లో కూడా నిత్యం అత్యధిక ప్రసవాలు జరుగుతుంటాయి. ఇక్కడ కూడా ఒక్క పిల్లల వైద్యుడు లేడు.

పిల్లలకు రుగ్మతలు

పిల్లలు జన్మించిన సమయంలో అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారు. కొందరు పిల్లలు ఉమ్మనీరు మింగి పుడతారు. మరికొందరికి గుండె సమస్యలు, పచ్చకామెర్లు రావడం, తక్కువ బరువు, పాలు తాగడకపోవడం, కళ్లు తెరవకపోవడం, శారీరక అవయవాలు సరిగ్గా లేకపోవడం, కాళ్లు చేతులు ఆడించకపోవడం, మెడలో పేగు అతుక్కుని పుటడం వంటి అనేక సమస్యలు బిడ్డ పుట్టిన సమయంలో ఎదురవుతాయి. ఈ సమస్యలను కేవలం పిల్లల వైద్యుడు మాత్రమే పసిగట్టగలడు. ఇక ఈ ప్రసూతి ఆస్పత్రుల్లో అర్ధరాత్రి పూట జన్మించే పిల్లలకు వైద్యం దొరకడం చాలా కష్టంగా మారింది. ఈ సమయంలో వారిని కనీసం నిలోఫర్‌కు తీసుకుపోవడానికి సరైన సదుపాయలు కూడా ఉండవు. దీంతో పిల్లల తల్లిదండ్రులు ఇబ్బందులు వర్ణనాతీతమవుతున్నాయి.



బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే తలసానికి అందజేస్తున్న ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్, వేద పండితులు

జూలై 9న బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం

మారేడుపల్లి మే 19 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం జూలై 9వ తేదీన నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ సాయిబాబాగౌడ్ తెలిపారు. కల్యాణానికి హాజరు కావాలని కోరుతూ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆదివారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ వేద పండితులు తదితరులు ఉన్నారు.

లేబర్ కార్డుదారులకు ఉచిత వైద్య శిబిరం



లేబర్ కార్డులు ఉండి భవన నిర్మాణం, ఇతర రంగాల్లో పనిచేస్తున్న కూలీలకు అడ్డగుట్ట బాబూ జగ్జీవన్‌రాం కమ్యూనిటీహాల్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి హాజరైన వారిని వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాజ్‌కిషోర్, రాజు, సాయి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

- అడ్డగుట్ట, ఆంధ్రజ్యోతి

వైభవంగా ద్విశతి మహోత్సవాలు

అమీర్‌పేట, మే 19 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ ఆలయంలో సాయిబాబా ద్విశతి 20వ వార్షిక మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ నెల 18న ప్రారంభమైన ఉత్సవాలు 21వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ ఈవో విఠలయ్య వెల్లడించారు. ఆదివారం ఉదయం 5.30 గంటలకు కాకడ హారతి, 6.30కి సహస్ర కలశాభిషేకం, సంస్థాన హారతి 8.30కి మండపదేవతా పూజలు, హోమములు, 10.30 గంటలకు అన్నాభిషేకం, హారతి, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణములు, సాయంత్రం 5 గంటలకు రుద్ర, సుదర్శన హోమాలు, తీర్థప్రసాద వితరణ, రాత్రి 8 గంటలకు తేజ్ హారతితో రెండవ రోజు పూజలు ముగించారు. సాయిబాబాను దర్శించుకునేందుకు ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ సతీష్‌కుమార్, అర్చకులు పాల్గొన్నారు.

గూడ్స్ క్యారియర్ వాహనం ఢీకొని వ్యక్తి మృతి



అజయ్ (ఫైల్)

కవాడిగూడ, మే 19 (ఆంధ్రజ్యోతి): వేగంగా వచ్చిన గూడ్స్ క్యారియర్ వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన ట్యాంక్‌బండ్‌పై బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద ఆదివారం తెల్లవారుజామున 3.10 గంటలకు జరిగింది. దోమలగూడ సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా, బెజ్జెంకి మండలం, తోటపల్లి గ్రామానికి చెందిన కొన్నె శ్రీనివాస్‌కుమారుడు కొన్నె అజయ్(26) అంజయ్యనగర్‌లో శ్రీకార్ ఆస్పత్రిలో అనస్థీషియా టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున ద్విచక్రవాహనంపై సికింద్రాబాద్ రాణిగంజ్ నుంచి ట్యాంక్‌బండ్ మీదుగా వెళ్తున్నాడు. ఎదురుగా వేగంగా వస్తున్న గూడ్స్ క్యారియర్ వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న దోమలగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అజయ్ మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. గూడ్స్ క్యారియర్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని డ్రైవర్ పొన్నకుమార్‌ను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బస్సు దిగుతుండగా బంగారు గొలుసు స్నాచింగ్

బంజారాహిల్స్, మే 19 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు దిగుతుండగా బంగారు గొలుసు స్నాచింగ్ చేశారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 11లో నివసించే యష్‌దాస్ ఈ నెల 17న పని నిమిత్తం మెహిదీపట్నం వెళ్లాడు. తిరిగి ఆర్టీసీ బస్సులో బంజారాహిల్స్ రోడ్డు నంబర్- 1కి చేరుకున్నాడు. బస్టాప్‌లో బస్సు దిగుతుండగా మద్యం మత్తులో ఉన్న నలుగురు ముట్టడించారు. అతడిని దృష్టి మళ్లించే ప్రయత్నం చేశారు. వారి నుంచి తప్పించుకున్న యష్‌దాస్ మరుసటి రోజు తన మెడలో ఉన్న బంగారు లాకెట్‌తో కూడిన గొలుసు కనిపించకపోవడంతో కంగారు పడ్డాడు. ఇంట్లో వెతికినా ఫలితం లేదు. బస్సు దిగుతుండగా ముట్టడించిన వారిపై అనుమానం వ్యక్తం చేస్తూ బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భార్య నుంచి రక్షణ కల్పించండి



మాట్లాడుతున్న టిమూజియన్

బర్కత్‌పుర. మే 19 (ఆంధ్రజ్యోతి): భార్య నుంచి తనకు, తల్లిదండ్రులకు ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని బాధితుడు టిమూజియన్ పోలీసులను కోరాడు. ఆదివారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తన శరీరంపై భార్య చేసిన గాయాలను చూపించాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలాపురానికి చెందిన తనకు రాజోలుకు చెందిన లక్ష్మీగౌతమితో ఏడేళ్ల క్రితం వివాహం అయిందని, తమకు ఐదేళ్ల కుమారుడు ఉన్నాడని చెప్పాడు. పెళ్లయినప్పటి నుంచి భార్య తనను అకారణంగా హింసిస్తుందని, పలుమార్లు పెద్దల సమక్షంలో మాట్లాడినా ఆమె తీరు మార్చుకోలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటీవల తనను చంపేందుకు కత్తితో దాడిచేసిందని, అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. భార్యపై కేసు నమోదు చేసి పోలీసులు తనకు రక్షణ కల్పించాలని ఆయన కోరారు.

ఆ విద్యార్థులను పట్టించుకోరా..?



- పదో తరగతిలో మూడు జిల్లాల్లో 19,114 మంది ఫెయిల్
- ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తల్లిదండ్రుల వినతి
- పట్టించుకోని విద్యాశాఖ
- జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ

హైదరాబాద్ సిటీ, మే 19 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్‌లో పదో తరగతిలో ఫెయిలైన విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. వారికి మనోధైర్యం కల్పించి సప్లిమెంటరీ పరీక్షలకు సిద్ధం చేయించాల్సిన విద్యాశాఖాధికారులు తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మరో రెండు వారాల్లో సప్లిమెంటరీ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఫెయిలైన విద్యార్థుల్లో మనోధైర్యం కల్పించి.. వారు పాస్ అయ్యేలా ఎటువంటి చర్యలు లేవు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నా పట్టించుకోవడం లేదు. దీంతో సప్లిమెంటరీలో కూడా ఉత్తీర్ణత సాధించే పరిస్థితి కనిపించడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలకు హైదరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి 73,202 మంది విద్యార్థులు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లాలో 50,811 మంది, మేడ్చల్ జిల్లాలో 46,736 మంది పరీక్ష రాశారు. హైదరాబాద్‌లో బాలురు 83.41 శాతం పాస్ కాగా.. అమ్మాయిలు 89.90 శాతం ఉత్తీర్ణత సాధించారు. రంగారెడ్డిలో బాలురు 88.89 శాతం, బాలికలు 93.32 శాతం మంది పాసయ్యారు. మేడ్చల్‌లో 87.35 శాతం బాలురు పాస్ కాగా.. బాలికలు 92.03 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు.

గ్రేటర్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు

జిల్లా	పరీక్షకు హాజరు	ఉత్తీర్ణత	ఫెయిలైన విద్యార్థులు
హైదరాబాద్	7,445	5,873	1,572
రంగారెడ్డి	17,222	14,241	2,981
మేడ్చల్	7,500	6,900	600

గణితం, సైన్స్‌లోనే ఎక్కువగా ఫెయిల్

హైదరాబాద్ జిల్లాలో మొత్తం 73,202 మంది పరీక్ష రాస్తే.. 63,511 మంది పాస్ కాగా, 9,691 మంది ఫెయిలయ్యారు. రంగారెడ్డి జిల్లాలో 50,811 మంది పరీక్ష రాస్తే.. 46,245మంది పాస్ కాగా, 4,566 మంది ఫెయిలయ్యారు. మేడ్చల్ జిల్లాలో 46,736 మంది పరీక్షకు హాజరుకాగా, 41,879 మంది పాసయ్యారు. 4,857 మంది ఫెయిలయ్యారు. మూడు జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో కలిపి 19,114 మంది ఫెయిలయ్యారు. ఆయా జిల్లాల్లో ఉత్తీర్ణత పొందిన వారిలో ఎక్కువగా ప్రైవేట్, గురుకుల పాఠశాలల విద్యార్థులుండడం గమనార్హం. ప్రైవేట్ విద్యార్థులను మినహాయిస్తే హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో 5,153 మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఫెయిలైనట్లు విద్యాశాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో చాలామంది గణితం, సైన్స్, ఆంగ్లం, తెలుగు, హిందీలో ఫెయిలయ్యారు. ఉపాధ్యాయుల బోధన తీరును పర్యవేక్షించే వారు లేకపోవడంతో మొక్కుబడిగా పాఠాలు చెబుతున్నారని విద్యావేత్తలు ఆరోపిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తి చేయకపోవడం, పరీక్షల సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహించడంలో కొంతమంది టీచర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సర్కారు పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం తగ్గిందని వారు వాపోతున్నారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలతో పోల్చితే హైదరాబాద్ జిల్లాలో ఏటా ఇదే పరిస్థితి కొనసాగుతుండడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేక చొరవ కరువు

విద్యార్థి జీవితానికి పదో తరగతి తొలిమెట్టు. వారి విషయంలో తల్లిదండ్రుల కంటే విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపించాలి. వారిని మళ్లీ పరీక్షలకు సిద్ధం చేయించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులను పాఠశాలలకు రప్పించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే ఎర్నింగ్ లీవ్స్ (ఈఎల్) ఇవ్వాల్సి వస్తోందనే భావనతో పట్టించుకోవడం లేదని ఉపాధ్యాయ సంఘాల నాయకులు చెబుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫెయిలైన వారికి ప్రత్యేక తరగతులు ప్రారంభించినా సర్కారు బడుల్లో ఇంకా మొదలు కాలేదు. జూన్ 3 నుంచి 13 వరకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు ఎస్ఎస్‌సీ బోర్డు ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేయడం గమనార్హం.

ఆదర్శ ప్రజా నేత పుచ్చలపల్లి సుందరయ్య



సుందరయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్. వివేక్, స్కైలాబ్, వెంకటస్వామి తదితరులు

రాంనగర్, మే 19 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల ఫైళ్లను సైకిల్‌పై పెట్టుకొని పార్లమెంట్‌కు వెళ్లిన ఆదర్శ ప్రజా నేత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్షుడు రూపుల వివేక్ అన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో గల ఆయన విగ్రహానికి వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య పోరాటంలో పుచ్చలపల్లి సుందరయ్య పాల్గొన్నారని తెలిపారు. నిజాం అరాచక పాలనకు, భూస్వాముల దాష్టీకాలకు వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయిధ పోరాటంలో ఆయన ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. తుది శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారన్నారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, విశ్రాంత అధ్యక్షుడు వి.నాగభూషణం, ఎస్.రమేష్‌రెడ్డి, నాయకులు స్కైలాబ్‌బాబు, కిషన్‌రావు, రవికుమార్, సాగర్‌రెడ్డి, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

సాయిరాం ఫైనాన్స్ కంపెనీపై చర్యలు తీసుకోవాలి

రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్



బాధితులతో కలిసి మాట్లాడుతున్న ఆర్. కృష్ణయ్య

బర్కత్‌పుర, మే 19 (ఆంధ్రజ్యోతి): అధిక వడ్డీ ఆశచూపి డబ్బులు డిపాజిట్ చేయించుకొని ప్రజలను మోసం చేసిన శ్రీ సాయిరాం ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతల అండదండలతో ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ బాధితులను బెదిరిస్తుందని ఆరోపించారు. ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో బాధితులతో కలిసి ఆయన మాట్లాడారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని యాభై గ్రామాలకు చెందిన 2,500 మంది ప్రజలు పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టులో భూములు, ఇళ్లు కోల్పోయారని, వారికి అప్పటి ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారాన్ని శ్రీ సాయిరాం ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యం అధిక వడ్డీ ఆశ చూపి 150 కోట్లు డిపాజిట్లు చేయించుకుందన్నారు. మూడేళ్లు గడుస్తున్నా డబ్బులు ఇవ్వకుండా బాధితులను వేధింపులకు గురిచేస్తోందన్నారు. ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకొని బాధితులను ఆదుకోవాలని కోరారు. సమావేశంలో బాధితులతోపాటు బీసీ సంఘాల నాయకులు సి.రాజేందర్ ముదిరాజ్, జి.అనంతయ్య, పోల్కం శ్రీనివాస్, జ్యోతి, భాగ్యలక్ష్మి, బలరాం పాల్గొన్నారు.

చుడీదార్, ముసుగులు ధరించి చోరీ

- ఫ్లాట్ తాళాలు పగులగొట్టి నగలు, నగదు అపహరణ

అమీర్‌పేట, మే 19 (ఆంధ్రజ్యోతి): చుడీదార్, ముసుగులు, మహిళల వేషధారణతో అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించిన దొంగలు ఫ్లాట్ తాళం పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జెక్‌కాలనీలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జెక్‌కాలనీ ఆకృతి ఆర్కేడ్‌లో ప్రైవేట్ ఉద్యోగి వేంకటేశ్వర్‌రావు ఉంటున్నారు. అదే అపార్ట్‌మెంట్‌లో మరో ఫ్లాట్‌లో ఆయన కుమార్తె, అల్లుడు ఉంటున్నారు. ఈనెల 16వ తేదీ రాత్రి వేంకటేశ్వర్‌రావు ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి ఒంగోలు వెళ్లారు.

18వ తేదీన పనిమనిషి వేంకటేశ్వర్‌రావు కుమార్తె ఇంటికి వెళ్లి తాళంచెవి తీసుకుని ఆయన ఇంటిని శుభ్రం చేసేందుకు వెళ్లింది. అప్పటికే తాళం పగులగొట్టి ఉండడం, ఇంట్లోని సామగ్రి చిందర వందరంగా కనిపించడంతో వేంకటేశ్వర్‌రావు కుమార్తెకు విషయం చెప్పింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అల్మారాలో భద్రపరిచిన 4 తులాల బంగారు ఆభరణాలు, లక్ష రూపాయలు, ల్యాప్‌టాప్ చోరీ అయినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. పోలీసులు అపార్ట్‌మెంట్‌లోని సీసీ ఫుటేజీలను పరిశీలించగా.. 18వ తేదీ తెల్లవారు జామున చుడీదార్, ముసుగులు ధరించి మహిళల వేషధారణలో ఇద్దరు ఆగంతుకులు ప్రవేశించి, ఫ్లాట్ తాళం పగులగొట్టి చోరీకి పాల్పడినట్లు రికార్డయింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాధునిక వసతులతో ఫ్లాట్స్ అంటూ మోసం

పంజాగుట్ట, మే 19 (ఆంధ్రజ్యోతి): అత్యాధునిక వసతులతో ఫ్లాట్స్ నిర్మిస్తున్నామంటే కొనుగోలు చేశాం. ఇంట్లోకి వెళ్లి చూస్తే వేరేలా ఉందని, బిల్డర్ మోసం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మియాపూర్‌లోని టుగెదర్మెంట్స్ ఫ్లాట్ యజమానులు, అసోసియేషన్ నాయకులు మాట్లాడారు. మియాపూర్ గ్రామంలో టి.హరినాథ్‌రావు అనే బిల్డర్, స్థల యజమానులతో ఒప్పందం చేసుకుని సుమారు 7,500 చదరపు గజాల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ ప్లస్ 14 అంతస్తులతో హైరైజ్ అపార్ట్‌మెంట్ నిర్మించాడని తెలిపారు. 150 ఫ్లాట్స్ నిర్మించగా కొనుగోలు చేశామని బాధితులు తెలిపారు. అపార్ట్‌మెంట్ చుట్టూ గ్రీన్ బెల్ట్ ఏర్పాటు చేస్తామని చెప్పాడని, వాహనాల పార్కింగ్, ఫైర్ సేఫ్టీ, తదితర విషయాల్లో బిల్డర్ నిబంధనలు ఉల్లంఘించాడని ఆరోపించారు. తాము నిలదీస్తే నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేపట్టానని చెప్పాడన్నారు. తనిఖీ అనంతరం వివిధ విభాగాల నుంచి పొందిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు చూపించాడని చెప్పారు. చేసిన మోసంపై ప్రశ్నిస్తే గూండాలతో బెదిరించాడని, మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదు చేసినా పటించుకోలేదని బాధితులు వాపోయారు. తమకు తెలియకుండా ఓ ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థకు భూమి తాకట్టు పెట్టి రూ. 60 కోట్లు రుణం తీసుకున్నాడని తెలిపారు. సమావేశంలో ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి రాజా, యజమానులు జీవీ రాంబాబు, ఎం.స్వాతి, ప్రియా, డాక్టర్ ప్రభావతి, నితిన్, ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

ఆరోపణలు అవాస్తవం

నిబంధనల ప్రకారమే అనుమతులు తీసుకుని అపార్ట్‌మెంట్ నిర్మించాను. వారు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం. చెప్పిన వసతులన్నీ కల్పించాం. బెంగళూరులో నిర్మించే ప్రాజెక్టు కోసం అక్కడి స్థలంపై ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో రుణం తీసుకున్నాం. తన వద్ద అన్ని పత్రాలు ఉన్నాయి. **- హరినాథ్ రావు, బిల్డర్**



కర్ణాటక గ్రాత్ర కచేరీ నిర్వహిస్తున్న రాఘవాచారి

అలరించిన రాఘవాచారి గాత్ర కచేరి

చిలకలగూడ, మే 19 (ఆంధ్రజ్యోతి): రాగ, భావ యుక్తంగా కళారత్న విద్వాన్ డి.రాఘవాచారి త్యాగరాజ కీర్తనల గానం సంగీత ప్రియులను అలరించింది. మారేడుపల్లి, కృష్ణానగర్ కాలనీ, మీనాక్షి సుందరం హాల్‌లో కీర్తన ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి జయంతిని పురస్కరించుకుని రాఘవాచారి(హైదరాబాద్ బ్రదర్స్) కర్ణాటక గాత్ర కచేరీ ఆదివారం నిర్వహించారు. 'నన్ను కన్నతల్లి నాభాగ్యమా'తో ఆరంభించి జనరంజకమైన త్యాగరాజ కీర్తనలు శావ్యంగా గానం చేసి ఆహూతుల కరతాళధ్వనులందుకున్నారు. వాయిద్య సహకారం వయోలిన్ శివాని గాయత్రి, మృదంగం జయ భాస్కర్, ఘటం రమణమూర్తి అందజేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్. యం.వి. కమలా రమణి మాట్లాడుతూ.. త్యాగరాజ కీర్తనల పరిమళాలు నిత్యనూతనమని, వాటిని పరిరక్షించుకోవలసిన బాధ్యత అందరిదని అన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో పిల్లల వైద్యుల కొరత

హైదరాబాద్ సిటీ, మే 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో నాలుగు పెద్ద ప్రసూతి ఆస్పత్రులు, ఐదు ఏరియా మెటర్నిటీ ఆస్పత్రులు, మరో ఆరు ప్రాంతీయ ఆస్పత్రులు ఉన్నాయి. వీటిలో రెండు పెద్ద ఆస్పత్రులు (గాంధీ, నిలోఫర్) మినహా ఇతర ఆస్పత్రుల్లో పిల్లల వైద్యులు లేరు. ముఖ్యంగా ప్రసూతి ఆస్పత్రుల్లో తప్పనిసరిగా పిల్లల వైద్యులను నియమించాలి. పుట్టిన బిడ్డకు వెంటనే చికిత్స అందించాల్సి ఉన్నా పిల్లల వైద్యుడు అందుబాటులో లేకపోవడం వల్ల మరో ఆస్పత్రికి పరుగులు తీయాల్సి వస్తోంది.

పరీక్షలు చేయాలి

ప్రసూతి ఆస్పత్రుల్లో అప్పుడే పుట్టిన శిశువులకు పిల్లల వైద్యుడు తప్పనిసరిగా పరీక్షలు చేయాలి. ఏవైనా లోపాలు.. అనారోగ్య సమస్యలు ఉన్నాయా అన్నది పరిశీలించాలి. అంతేకాకుండా పిల్లలకు జబ్బు చేస్తే వెంటనే చికిత్సలు అందించాలి. కానీ, ప్రసూతి ఆస్పత్రుల్లో శిశువులకు వైద్యం చేసేందుకు పిల్లల వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. పిల్లలకు అత్యవసర వైద్యం కావాలంటే నిలోఫర్, గాంధీ ఆస్పత్రులకు ఉరుకులు, పరుగుల మీద తరలించాల్సి వస్తోంది. రోజుకు 30 నుంచి 40 వరకు ప్రసవాలు జరిగే ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రుల్లో 24 గంటల పాటు అందుబాటులో పిల్లల వైద్యులు ఉండడం లేదు. ఉదయం వచ్చి మధ్యాహ్నం వెళ్లిపోతుండడంతో పిల్లలను మరో ఆస్పత్రికి తరలించాల్సి వస్తోంది.

ప్రాథమిక ప్రసూతి ఆస్పత్రుల్లోనూ అంతే..

లాలాపేట, పానీపుర, శ్రీరాంనగర్, జంగమ్మెట్, అంబర్‌పేటల్లోని ప్రసూతి ఆస్పత్రుల్లో కూడా ఇదేతీరు ఉంది. ఇక్కడ రోజుకు 30 నుంచి 50 వరకు ప్రసవాలు జరుగుతాయి. మలక్‌పేట, కింగ్‌కోఠి, గోల్కొండ, శాలిబండ, బార్కస్, నాంపల్లిలోని ఏరియా ఆస్పత్రుల్లో కూడా నిత్యం అత్యధిక ప్రసవాలు జరుగుతుంటాయి. ఈ ఆస్పత్రుల్లో కూడా పిల్లల వైద్యుడు లేడు.

ఐటీ ఉద్యోగిపై దాడి చేసిన ఆరుగురి అరెస్ట్

వనస్థలిపురం, మే 19 (ఆంధ్రజ్యోతి): డేటింగ్ యాప్‌లో పరిచయమైన వ్యక్తిని కలిసేందుకు వెళ్లిన ఐటీ ఉద్యోగిపై దాడి చేసి, గొలుసు లాక్కున్న సంఘటనలో ఆరుగురు నిందితులను వనస్థలిపురం పోలీసులు అరెస్ట్ చేశారు. మరొకరు పరారీలో ఉన్నారు. సూర్యాపేటకు చెందిన పి.శోభన్‌బాబు ఐటీ ఉద్యోగి. ఇతడికి గ్రిండర్ గే డేటింగ్ యాప్‌లో ఇంజాపూర్‌కు చెందిన రమావత్ కిరణ్‌కుమార్ పరిచయమయ్యాడు. కిరణ్‌కుమార్, శోభన్ ఇద్దరూ కలిసి గుర్రంగూడ అటవీ ప్రాంతానికి వెళ్లారు. అక్కడకు కిరణ్‌కుమార్ తన స్నేహితులు పత్లావత్ రమేష్, వనస్థలిపురానికి చెందిన నల్లగంటి పవన్, కొర్రా బాలు, కుక్కల నాగరాజు, రమావత్ రోహిత్, నేనావత్ మాకట్‌లాల్‌ను పిలిచాడు. వీరందరూ కలిసి శోభన్‌పై దాడి చేసి అతడి వద్ద ఉన్న రెండు తులాల బంగారు గొలుసు లాక్కున్నారు. బాధితుడు శోభన్ ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నారు.

ఆహ్లాదం.. ఆనందం

పిల్లలకు పార్కులతో ఆటవిడుపు



రాష్ట్రపతి నిలయంలో చేర్యాల్ పెయింటింగ్‌తో సొరంగ మార్గం

అల్వాల్, మే 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి నిలయాన్ని సాధారణ ప్రజలు వీక్షించడానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన ఆదేశాలతో గత ఏడాది నుంచి పూర్తి స్థాయిలో పౌరులు సందర్శించడానికి అధికారులు వీలు కల్పించారు. దీంతో రాష్ట్రపతి నిలయం పర్యాటక కేంద్రంగా మారిపోయింది. నగర ప్రజలే కాకుండా వివిధ రాష్ట్రాల పర్యాటకులు నిలయాన్ని సందర్శిస్తున్నారు. ఇక్కడ ప్రధానంగా ప్రెసిడెన్షియల్ వింగ్, భోజనశాలతో పాటు లోపలి నుంచి భవనాన్ని చూడవచ్చు. నిలయంలో వంట గదిని డైనింగ్ హాల్‌కు కలిపే భూగర్భ సొరంగ మార్గం గుండా ప్రయాణించి తెలంగాణ సంప్రదాయ చేర్యాల్ పెయింటింగ్‌లు చూడవచ్చు. నాలెడ్జ్ గ్యాలరీలతో పాటు రాష్ట్రపతులు ఉపయోగించిన బగ్గీలు, కార్లు చూడటంతో పాటు సెల్ఫీలు తీసుకోవచ్చు. రాక్ గార్డెన్, హెర్బల్ గార్డెన్, సీతాకోకచిలుక, నక్షత్రగార్డెన్ వంటి వివిధ తోటలు, ఆహ్లాదకరమైన వాతావరణం, చుట్టూ పచ్చదనం, దట్టమైన చెట్ల పొదలు, పండ్ల తోటలు, ఉద్యానవనాలు, గుబాళిస్తున్న పూల మొక్కలు, ఫౌంటెయిన్‌లతో గార్డెన్ సందర్శకులకు కనువిందు చేస్తోంది. ప్రకృతి శోభితమైన రాష్ట్రపతి నిలయంలో సేదతీరడానికి నగర ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. దేశ మొదటి పౌరుడు బస చేసిన ఈ నిలయాన్ని చూడటానికి విద్యార్థులు కూడా మక్కువ చూపుతున్నారు.

వేసవి సెలవులు వచ్చాయంటే ఒకప్పుడు పిల్లలు అమ్మమ్మ, నానమ్మ ఊర్లకు వెళ్లేవారు. కానీ, దురదృష్టవశాత్తు ఈ రోజుల్లో పిల్లలు సెలవులతో సంబంధం లేకుండా ఫోన్లు, ఆన్‌లైన్ ఆటలతో ఇంటర్‌నెట్‌లో ఎక్కువగా గడుపుతున్నారు. అయినప్పటికీ తల్లిదండ్రులుగా వారిని అప్పుడప్పుడు బయటకు తీసుకెళ్లాలి. తల్లిదండ్రులుగా చిన్నారులకు అవుట్‌డోర్ అనుభవాన్ని అందించడానికి మరింత ఆసక్తి ఉంటే నగరంలో చాలా పార్కులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి.

వివిధ రకాల పండ్ల తోటలు..

దానిమ్మ, సపోట, సీతాఫల్, మామిడి, ఉసిరికాయ తోటలు రాష్ట్రపతి నిలయంలో ఉన్నాయి. 1948లో హైదరాబాద్ సంస్థానాన్ని అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ విలీనం చేసిన స్థలం కూడా నిలయంలో హైలెట్‌గా చెప్పుకోవచ్చు.

పంచతంత్ర థీమ్ పార్క్..

ప్రస్తుతం నగరంలో పంచతంత్ర థీమ్ పార్కులు రెండు ఉన్నాయి. ఒకటి గచ్చిబౌలిలో, మరొకటి అల్వాల్ బొల్లారంలో ఉన్నాయి. పార్కులు ఉదయం 5 నుంచి 9 వరకు, సాయంత్రం 4 నుంచి 8 వరకు తెరిచి ఉంటాయి. పిల్లలకు వినోదభరితంగా కనిపించే జంతువుల బొమ్మలతో పాటు యానిమేషన్ విగ్రహాలు కూడా ఉన్నాయి.

ప్రత్యేక ఆకర్షణగా నక్షత్ర వనం

రాష్ట్రపతి నిలయంలో నక్షత్ర వనంను మాజీ రాష్ట్రపతి దివంగత ప్రణబ్‌ముఖర్జీ ప్రారంభించారు. ఇందులో వివిధ రకాల రాశులకు సంబంధించిన మొక్కలను పెంచారు. వాటిని చూడటానికి సందర్శకులు ఆసక్తి చూపుతున్నారు. గ్రహాలు, రాశులపైన నమ్మకం ఉన్నవారు వనంలోని ఆయా రాశులకు సంబంధించిన మొక్కల వద్ద దోష నివారణ పూజలను కూడా చేసుకుంటున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిలయాన్ని సందర్శించవచ్చు. శనివారం, ఆదివారాల్లో సాయంత్రం 7 గంటల వరకు వీక్షించడానికి అవకాశం ఉంది. పిల్లలకు ఉచిత ప్రవేశం. పెద్దలకు రూ. 50 వసూలు చేస్తారు.


వేసవి సెలవులను ఎంజాయ్ చేయడానికి రాష్ట్రపతి నిలయం దోహదం



విద్యార్థులు వేసవి సెలవులను ఎంజాయ్ చేయడానికి రాష్ట్రపతి నిలయం దోహదపడుతుంది. ముఖ్యంగా ఇక్కడికి వచ్చే సందర్శకులకు పూర్తి స్థాయిలో ఆహ్లాదాన్ని కలిగించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. సెలవులు ఉండటంతో సందర్శకులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. వీకెండ్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 7 గంటల వరకు తెరిచి ఉంచుతున్నాం. మిగతా రోజుల్లో సాయంత్రం 5 గంటల వరకు తెరిచి ఉంటుంది. సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.

- డాక్టర్ రజనీప్రియ, రాష్ట్రపతి నిలయం ఎస్టేట్ మేనేజర్

శతాబ్దం నాటి రాతి బావి



రాష్ట్రపతి నిలయంలో ప్రత్యేక ఆకర్షణ రాతి బావి. టేకుతో ఏర్పాటు చేసిన 36 మీటర్ల(120) అడుగుల పొడువైన ఫ్లాగ్‌పోస్ట్, జాతీయ జెండా, రాతిపై చెక్కిన దక్షిణామూర్తి శివుడు, నంది శిల్పాల నుంచి నీళ్లు జాలువారే వ్యవస్థను, రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రారంభించిన శతాబ్దం నాటి రాతి బావి, మూడు మెట్ల బావులు, చిల్డ్రన్ పార్క్ హైలెట్‌గా ఉన్నాయి.